కనీస వేతనాలు అమలు చేయాలి

- సూర్యాపేట మున్సిపల్ కార్యాలయం ఎదుట కార్మికుల ధర్నా


సూర్యాపేటలో మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న కార్మికులు

సూర్యాపేట : మున్సిపల్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నెమ్మాది వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట కార్మికులతో కలిసి నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడారు. కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయకుండా ప్రభుత్వం తాత్సారం చేయడం సబబు కాదన్నారు. కాంట్రాక్టు కార్మికుల పీఎఫ్‌లో జమ చేయకుండా కాంట్రాక్టర్ అన్యాయం చేస్తున్నాడని ఆరోపించారు. కార్మికులకు వేతనం రూ.25 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మున్సిపల్ కమిషనర్‌కు అందజేశారు. కార్యక్రమంలో వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఓగోటి దశరథ, మురళి, శివ, వెంకన్న, యల్లమ్మ, రాజు, లింగయ్య, డేవిడ్, సాయి పాల్గొన్నారు.

రేఖ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు


అడివెంలలో పీర్లకొట్టం ప్రారంభోత్సవంలో పాల్గొన్న రేఖ, నాయకులు

అర్వపల్లి: రేఖ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు, జాతీయ టెన్నిస్ క్రీడాకారిణి డాక్టర్ బోయలపల్లి రేఖ పేర్కొన్నారు. మండల పరిధిలోని అడివెంల గ్రామంలో రేఖ చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుమారు రూ. 7లక్షలతో నిర్మించిన పీర్లకొట్టం భవనాన్ని ప్రారంభించి మాట్లాడారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రోత్సాహంతో ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు దరూరి యోగానందచారి, మాజీ సర్పంచ్ మడ్డి పద్మ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష, ఉపాధ్యక్షుడు అనిరెడ్డి రాజేందర్ రెడ్డి, నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపాక సత్యం, వేల్పుల రమేష్, శిగ నసీర్‌గౌడ్, ఈగ శ్రీనివాస్, రత్నం సంతోష్, సతీష్‌రెడ్డి, పేరెల్లి ఉపేందర్, బండారి నాగరాజు, మచ్చ లింగయ్య, శతకోటి శైలెందర్, ఈగ శేఖర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి

అర్వపల్లి: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి రేఖ చారిటబుల్ ఫౌండేషన్ కృషిచేస్తుందని ఆ ఫౌండేషన్ డైరెక్టర్, మాజీ సర్పంచ్ మడ్డి పద్మ అన్నారు. మండల పరిధిలోని ఉయ్యాలవాడ ప్రాథమిక పాఠశాలలో సోమవారం రేఖ చారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు డాక్టర్ బోయలపల్లి రేఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం లింగారెడ్డి, ఉపాధ్యాయుడు అపరాజిత్‌రెడ్డి, పాల్గొన్నారు.

బీఆర్ఎస్వీ నాయకుల అరెస్టు

సూర్యాపేట రూరల్: తెలంగాణ రాష్ట్ర సచివాలయం ముట్టడికి నిరుద్యోగులు ఇచ్చిన పిలుపు మేరకు బయలుదేరిన బీఆర్ఎస్వీ జిల్లా నాయకులు సోమగాని వేణుగౌడ్‌తో పాటు పలువురిని సోమవారం పోలీసులు అరెస్ట్ చేశారు.కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నాయకులు మహేష్, ప్రభాకర్, కమల్, దినేష్ పాల్గొన్నారు.

నాగారం : డీఎస్సీ వాయిదా వేసి, గ్రూప్-2, 3 పోస్టులను పెంచాలని, నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం హైదరాబాద్‌లోని సెక్రటేరియట్ ముట్టడికి వెళుతున్న విద్యార్థి సంఘాల నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ గౌడ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మొల్కపురి శ్రీకాంత్‌గౌడ్ నిర్బంధాలతో ఉద్యమాలను అపలేరని, నిరుద్యోగుల న్యాయపరమైన డిమాండ్లను వెంటనే ప్రభుత్వం నెరవేర్చాలని డిమాండ్ చేశారు. డీఎస్సీ, గ్రూప్-2, 3 పోస్టులు పెంచి మూడు నెలలు పరీక్షలు వాయిదా వేయాలన్నారు. అరెస్టయిన వారిలో విద్యార్థి సంఘాల నాయకులు ఉన్నారు.

అంకితభావంతో పనిచేసే ఉద్యోగులకే గుర్తింపు



అర్వపల్లి : ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎంఈఓ, సన్మానం పొందిన ఉపాధ్యాయులు

అర్వపల్లి: అంకితభావంతో పనిచేసే ఉద్యోగులకు ఎల్లప్పుడు గుర్తింపు ఉంటుందని మాజీ జెడ్పీటీసీ కె.అవిలయ్య అన్నారు. మండల పరిధిలోని పర్సాయపల్లి జెడ్పీహెచ్ఎస్‌లో హెచ్ఎంగా పనిచేసి బదిలీ అయిన బి.వీరస్వామి, పదోన్నతిపై వెళ్లిన ఉపాధ్యాయులు శంభులింగం, రవి, జానకిరాములు, కొత్తగా వచ్చిన ఉపాధ్యాయులు కాల్‌రాం, లక్ష్మీనారాయణ, సుభాషిని, సుధాకర్‌రెడ్డిని సోమవారం పాఠశాలలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలోహెచ్ఎం జి.గోవర్ధన్‌రెడ్డి, పాఠశాల ఛైర్‌పర్సన్ కుంభం అండాలమ్మ, ఉపాధ్యాయులు ఎబెల్ శశికుమార్, గౌతమి, సురేష్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు ఘన సన్మానం

మండల పరిధిలోని గన్నెనాయక్‌తండా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.నరేందర్, ఉపాధ్యాయుడు పి.రాములు ఆ పాఠశాల నుంచి బదిలీ కాగా వారికి సోమవారం పాఠశాలలో ఆత్మీయ వీడ్కోలు సన్మాన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ బాలునాయక్, తిమ్మాపురం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు కుంభం ప్రభాకర్ ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో సూర్యనాయక్‌తండా ప్రధానోపాధ్యాయుడు సోమయ్య, తిమ్మాపురం హైస్కూల్ ఉపాధ్యాయుడు వర్దెల్లి కృష్ణయ్య పాల్గొన్నారు.


మద్దిరాల : బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను సన్మానిస్తున్న తోటి ఉపాధ్యాయులు

ఉపాధ్యాయులకు వీడ్కోలు

మద్దిరాల : మండల పరిధిలోని చిన్ననెమిలా ప్రభుత్వ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు యాకయ్య, హత్రున్, రవి, శ్రీనివాస్ బదిలీపై వెళ్తడడంతో సోమవారం తోటి ఉపాధ్యాయులు వారిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

ఆత్మకూర్(ఎస్) : విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రవణ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2023-24 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన నలుగురు విద్యార్థినులు పాలిటెక్నిక్ కళాశాలల్లో సీట్లు సాధించినందుకు సోమవారం పాఠశాలలో అభినందన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుదర్శన్‌రెడ్డి, చంద్రశేఖర్, అన్నపూర్ణాచారి, దుర్గాప్రసాద్‌రెడ్డి, మల్లారెడ్డి, శిరీష, మల్లీశ్వరి, యాదమ్మ, రఘు, రామచంద్రయ్య, రమేష్, అనిత తదితరులు ఉన్నారు.

మత సామరస్యానికి ప్రతీక.. మొహర్రం


నగదు అందజేస్తున్న డీసీసీబీ డైరెక్టర్ సైదులు


పస్తాలలో పీర్లను ఊరేగిస్తున్న భక్తులు

తుంగతుర్తి : మత సామరస్యానికి ప్రతీక మొహర్రం పండుగ అని డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు. మొహర్రం పండుగను పురస్కరించుకొని సోమవారం వివిధ గ్రామాల్లో పీర్ల ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు పీర్ల పండుగ నిర్వహించే వారికి రూ.5000 ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో వెంకన్న, వీరయ్య, సందీప్, ఎస్‌కె నజీర్, ప్రవీణ్, ఎస్.కె కమల్, ఎస్.కె హుస్సేన్, రాజు, దుర్గా, మల్లయ్య, వెంకటమ్మ, అశోక్, విక్రమ్, శ్వేత, ఆంజనేయులు, జలవేణి, హరి, కవిత పాల్గొన్నారు .

పస్తాలలో..

నాగారం : త్యాగానికి ప్రతీక అయిన మొహర్రం వేడుకలను సోమవారం మండల పరిధిలోని పస్తాల గ్రామంలో భక్తులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా భక్తులు ఆదివారం రాత్రి చిన్న శరగత్ వేడుకను పురస్కరించుకొని పీర్ల కొట్టం ఎదుట భక్తులు అగ్నిగుండాన్ని ఏర్పాటు చేసి దానిచుట్టూ కోలాహలంగా ఆలావా ఆట ఆడారు. అనంతరం తెల్లవారు జామునుంచి పీర్లను ఎత్తుకొని గ్రామంలో ఊరేగించారు. భక్తులు పీర్లకు కుడకలు, దట్టీలు కట్టి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో వడ్లకొండ వెంకన్న, నాతి సత్తయ్య, దేశగాని జాన్, లోడే అంజయ్య, లోడే సందీఫ్, పులుసు హుస్సేన్, కట్ల రమేష్, కట్ల శ్రీను, కట్ల అంజయ్యతదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి: మొహర్రం వేడుకల్లో భాగంగా అర్వపల్లి, జాజిరెడ్డిగూడెం, బొల్లంపల్లి, కాసర్లపహాడ్ తదితర గ్రామాల్లో పీర్లను ఊరేగించారు. సోమవారం బొల్లంపల్లి గ్రామంలో పీర్ల ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో ముజావర్ షేక్ జహంగీర్, తూడి ఉపేందర్, వెంకటేష్, రవి, రాహుల్, నిషాంత్, మహేష్, కార్తీక్ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవాలి


మాట్లాడుతున్న కొత్తపెల్లి రేణుక

భానుపురి : ప్రస్తుత వర్షాకాలంలో ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం.ఎల్) మాస్‌లైన్ డివిజన్ కార్యదర్శి కొత్తపెల్లి రేణుక ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రజలకు అవసరమైన మందులను అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో అందుబాటులో ఉంచి, సరిపోను సిబ్బందిని నియమించాలని కోరారు. అదేవిధంగా ప్రజలకు అవగాహన కల్పించి ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్, పీఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షుడు మారసాని చంద్రకళ, ఉపాధ్యక్షుడు సూరం రేణుక,పార్టీ డివిజన్ నాయకులు సయ్యద్, గులాం, రామోజీ, ఐఎఫ్‌టీయూ జిల్లా కోశాధికారి వాజిద్, పరుషరాం తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

అర్వపల్లి: మండల పరిధిలోని అడివెంల గ్రామానికి చెందిన మత్స్యకార్మిక సంఘం చైర్మన్ పిట్టల జాని, పేరెల్లి ఎల్లయ్యతోపాటు మరికొంతమంది సోమవారం ఎమ్మెల్యే మందుల సామేలు సమక్షంలో నాయకుడు బీరవోలు విక్రంరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి సామేలు కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు పిట్టల సైదులు, ప్రవీణ్, విక్రం, రవి, కౌశిక్, సన్ని, ఎడ్ల సైదులు, లింగయ్య పాల్గొన్నారు.

నృసింహుడి కల్యాణం

చివ్వెంల : ఆషాఢ మాస స్వాతి నక్షత్రం సందర్భంగా మండల పరిధిలోని ఉండ్రుగొండ గ్రామ శివారులోని గిరిదుర్గంలో వెలిసిన శ్రీ లక్ష్మీ నర్సింహస్వామి కల్యాణాన్ని సోమవారం వైభవంగా నిర్వహించారు. స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించి, శ్రీదేవి, భూదేవిలతో కల్యాణం జరిపించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశా రు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

అర్వపల్లి: మండల పరిధిలోని తిమ్మాపురం క్రాస్‌రోడ్డులో జిల్లా ప్రజా పరిషత్ స్టేట్ మ్యాచింగ్ గ్రాంటు నుంచి మంజూరైన రూ.5లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పాలెల్లి సురేష్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు వేములకొండ ఉప్పలయ్య, రత్నం లక్ష్మాజీ, కందుల తిరుమలరావు, కరుణాకర్‌రెడ్డి, బాలరాజు పాల్గొన్నారు.

ఐదేళ్లలోపు పిల్లల్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలి


సూర్యాపేట: ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు


నాగారం మండలం వర్ధమానుకోటలో..

సూర్యాపేట : చిన్నారులకు టపాటలతో విద్యను బోధించాలని సీడీపీఓ కిరణ్మయి, కౌన్సిలర్ పాలగాని కవితా బాలు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని 21వ వార్డు ప్రభుత్వ ప్రైమరీ పాఠశాల కొత్తగూడెం బజారులో అమ్మ మాట - అంగన్‌వాడీ బాట ర్యాలీని ప్రారంభించి మాట్లాడారు. రెండున్నర సంవత్సరాల నుంచి ఐదు సంవత్సరాల పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలన్నారు. కార్యక్రమంలో ఏసీడీపీవో శ్రీజ, సూపర్‌వైజర్‌లు దాసరి నగిత, విజయ చంద్రిక, వీరమ్మ, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు బాణాల పద్మ, గాలి ప్రవీణ, శశికళ, పాల్గొన్నారు.

గాంధీనగర్‌లో

సూర్యాపేట రూరల్: చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని సోమవారం పట్టణ పరిధిలోని 13వ వార్డు గాంధీనగర్‌లో అమ్మమాట-అంగన్‌వాడీ బడి బాట కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ మీసాల సైదమ్మ, హెచ్ఎం అనిత, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

నాగారం : ఐదేళ్లలోపు పిల్లల్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని అంగన్‌వాడీ టీచర్లు కోరారు. అమ్మ మాట-అంగన్‌వాడీ బాట స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల పరిధిలోని వర్ధమానుకోట, పస్తాల, లక్ష్మాపురం తదితర గ్రామాల్లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్లు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు అంగన్‌వాడీ టీచర్లు మాట్లాడుతూ పూర్వ ప్రాథమిక విద్యను బలోపేతం చేయడానికి రెండున్నర ఏళ్ల నుంచి ఐదేళ్లల్లోపు పిల్లల్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలన్నారు. అనంతరం పూర్వ ప్రాథమిక విద్య, అంగన్‌వాడీ కేంద్రాల్లో లభించే పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్ఎం పి.వెంకన్న, పంచాయతీ కార్యదర్శి జలగం అంబేద్కర్, అంగన్‌వాడీ టీచర్లు దాసరి లక్ష్మి, గుండ రూప, బింగి మంజుల, కవిత, కట్ట సుశీల, మల్లేపాక కవిత, ఆయాలు నాగమ్మ, కుంటపల్లి లింగమ్మ, హేమలత, లింగమ్మ, నాగరాజు, మౌనిక, రమణ, వెంకన్న పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలని ధర్నా


కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు

భానుపురి (సూర్యాపేట) : నూతనకల్ మండలం చిల్పకుంట్ల మిషన్ భగీరథ ప్లాంట్‌లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య, తెలంగాణ ప్రగతిశీల మిషన్ భగీరథ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి మొగుళ్ల గోపాల్ కోరారు. ఈ మేరకు సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేసి ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ మిషన్ భగీరథ ప్లాంట్‌లో కాంట్రాక్ట్ వర్కర్స్ ఏడేళ్ల నుంచి పనిచేస్తున్నా కనీస వేతనాలు తక్కువగా ఉన్నాయన్నారు. ఈ వేతనాలు కూడా ప్రతి నెలా చెల్లించకపోవడంతో ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. సకాలంలో వేతనాలు ఇవ్వాలని కాంట్రాక్టర్, అధికారులకు విన్నవించుకుంటున్నా పట్టించుకోవడం లేదని వాపోయారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి దేశోజు మధు ఆ యూనియన్ ఉపాధ్యక్షుడు కూసు ఉప్పలయ్య, కటకం సైదులు, గంట రామకష్ణ, డి.మహేష్, గంట సైదులు, ప్రవీణ్, ఉపేందర్,బత్తుల గురువయ్య, రచ్చ రాము తదితరులు పాల్గొన్నారు.

బాలికల హాస్టల్‌కు ప్రహరీ నిర్మించాలని వినతి


సూర్యాపేటలో మాజీ మంత్రి దామోదర్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న విద్యార్థినులు

భానుపురి (సూర్యాపేట) : పట్టణంలోని ఎస్సీ బాలికల హాస్టల్‌కు ప్రహరీ నిర్మించాలని కోరుతూ పీడీఎస్‌యూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థినులు జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహించి మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు పుల్లూరి సింహాద్రి మాట్లాడారు. వసతి గృహం ప్రహరీ కూల్చి నాలుగేళ్లవుతున్నా దానిని నిర్మించకుండా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. ప్రహరీ లేకపోవడంతో హాస్టల్ పక్కన కొంత మంది ఆకతాయిలు ప్రతి రోజు మద్యం, సిగరెట్లు తాగుతూ విద్యార్థినులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ డివిజన్ ప్రధాన కార్యదర్శి పిడమర్తి భరత్, హాస్టల్ విద్యార్థినులు, నందిని, కష్ణవేణి, మానస, మమత,పూజ, శైలజ, శ్రావణి, అనూష, శిరీష, జ్యోతి, దీపిక, అంజలి పాల్గొన్నారు.

రెవెన్యూ సిబ్బందిపై వేధింపులు మానుకోవాలి


తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న జూనియర్ అసిస్టెంట్లు

ఆత్మకూర్(ఎస్) : రెవెన్యూ సిబ్బందిపై ఉన్నతాధికారులు వేధింపులు మానుకోవాలని పూర్వ వీఆర్ఏల రాష్ట్ర కో కన్వీనర్ మల్లయ్య కోరారు. డిప్యూటీ తహసీల్దార్ వేధింపులు తాళలేక కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం కన్నాపురం గ్రామానికి చెందిన రికార్డ్ అసిస్టెంట్ తెడ్డు ప్రశాంత్ ఆత్మహత్యకు సంతాపంగా సోమవారం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రశాంత్ ఆత్మహత్యకు కారణమైన డిప్యూటీ తహసీల్దార్ పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జూనియర్ అసిస్టెంట్లు, రికార్డు అసిస్టెంట్లు, ఆఫీస్ సబార్డినేట్లతో కలిసి తహసీల్దార్ వినోద్ కుమార్‌కు అందజేశారు. కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా మైనారిటీ అధ్యక్షులు ఎండి జహంగీర్, దారా సతీష్, పి సుధాకర్, కుసుమ, సైదులు, సలీం తదితరులు ఉన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

నూతనకల్లు : భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఇల్లందులో ఈ నెల 21 నిర్వహించనున్న ఆటోమోటార్ వర్కర్స్ ఫెడరేషన్ 5వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య కోరారు. సోమవారం మండల కేంద్రంలో మహాసభల పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో దేశోజు మధు, బయ్య సంపత్, పిట్టల ప్రమోద్, జటంగి సైదులు, పూసు సందీప్, నాగార్జున పాల్గొన్నారు.

తిరుమలగిరి పాఠశాలలో వంద అడ్మిషన్లు పూర్తి


100వ అడ్మిషన్ ఇస్తున్న హెచ్ఎం శ్రీనివాస్

తిరుమలగిరి : తిరుమలగిరి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ విద్యా సంవత్సరం 100 అడ్మిషన్లు వచ్చినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దామెర శ్రీనివాస్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల్లోనే నాణ్యమైన విద్య, శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఉంటారని తెలిపారు.


ఎట్టకేలకు నెరవేరిన బీటీ కల

- పూర్తయిన ఆత్మకూరు - తుమ్మలపెన్‌పహాడ్ బీటీ రోడ్డు నిర్మాణం
- హర్షం వ్యక్తం చేస్తున్న సమీప గ్రామాల ప్రజలు


ఆత్మకూరు-తుమ్మలపెన్‌పహాడ్ బీటీ రోడ్డు

ఆత్మకూర్(ఎస్) : మండల కేంద్రం నుంచి తుమ్మలపెన్‌పహాడ్ గ్రామానికి బీటీ రోడ్డు నిర్మాణం కోసం ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ప్రజల కల ఎట్టకేలకు సాకారమైంది. ఆత్మకూరు - తుమ్మలపెన్‌పహాడ్ లింకురోడ్డులో ఇటీవల బీటీ నిర్మాణ పనులు పూర్తిచేశారు. ఆత్మకూరు మండల కేంద్రం నుంచి తుమ్మలపెన్‌పహాడ్ వరకు దాదాపు మూడున్నర కిలోమీటర్లు ఉంటుంది. తెలంగాణ ఆవిర్భావానికి ముందు ఒకటిన్నర కిలోమీటర్ల బీటీ రోడ్డు మంజూరు కాగా ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత పనులను పూర్తిచేశారు. అయితే మిగతా రెండు కిలోమీటర్ల రోడ్డు ఎలాంటి మరమ్మతులకు నోచుకోక అధ్వానంగా ఉండడంతో మండల కేంద్రానికి వెళ్లడానికి తుమ్మలపెన్‌పహాడ్, కోటపహాడ్, శెట్టిగూడెం, ఆయా తండాల వాసులు తీవ్ర అవస్థలు పడేవారు. వర్షాకాలంలో తుమ్మలపెన్‌పహాడ్ నుంచి రైతులు తమ వ్యవసాయ బావుల వద్దకు వెళ్లాడానికి నరకయాతన అనుభవించేవారు. రెండు కిలోమీటర్ల రోడ్డును వెంటనే బీటీగా మార్చాలని అనేకమార్లు రైతులు అధికారులకు మొరపెట్టుకున్నారు. సాక్షి పత్రికలో కథనాలు కూడా ప్రచురితమయ్యాయి. అయినా సంబంధిత అధికారులు స్పందించలేదు. కాగా ఇటీవల ఎన్నికలకు ముందు తెలంగాణ ప్రభుత్వం రెండు కిలోమీటర్ల బీటీ రోడ్డు నిర్మాణానికి దాదాపు కోటి రూపాయలకు పైగా సీఆర్ఆర్ నిధులను విడుదల చేసింది. దీంతో గత నెల రోజుల క్రితం బీటీ రోడ్డు పనులను ప్రారంభించగా ఇటీవల పూర్తయ్యాయి. బీటీ రోడ్డు ఏర్పాటుతో తుమ్మలపెన్‌పహాడ్, కోటపహాడ్, శెట్టిగూడెం, అస్తాతండా, గుండ్లకుంటతండావాసులతో పాటు మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

దూర భారం తగ్గుతుంది



ఆత్మకూరు ఎక్స్ రోడ్డు నుంచి తుమ్మలపెన్‌పహాడ్ గ్రామం వరకు బీటీ రోడ్డు నిర్మాణంతో దూర భారం తగ్గుతుంది. బీటీ రోడ్డు లేకపోవడంతో మండల కేంద్రానికి వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు పడాల్సి వచ్చేది. తప్పని పరిస్థితుల్లో చుట్టూ తిరిగి పోవాల్సివచ్చేది. బీటీ రోడ్డు నిర్మాణంతో పలు గ్రామాల ప్రజలతో పాటు తుమ్మలపెన్‌పహాడ్ గ్రామానికి చెందిన రైతులు వ్యవసాయ బావుల వద్దకు వెళ్లడానికి సౌకర్యంగా ఉంటుంది.

– వెంకన్న, తుమ్మలపెన్‌పహాడ్

క్లుప్తంగా

చదువుకు పేదరికం అడ్డు కాదు


పుస్తకాలు పంపిణీ చేస్తున్న పాలవెల్లి రమేష్

సూర్యాపేట : చదువుకు పేదరికం అడ్డు కాదని హెడ్ కానిస్టేబుల్, హైకోర్టు లైజన్ ఆఫీసర్ పాలవెల్లి రమేష్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జెడ్పీ బాలుర పాఠశాలలో పేద విద్యార్థులకు బ్యాగ్‌లు, బూట్లు, పెన్నులు, వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఒక నెల జీతం పేద విద్యార్థుల చదువుకు ఖర్చు పెడతానని తెలిపారు. ఆలేటి ఆటం పిల్లలకు, అపూర్వ బధిరుల పాఠశాల పిల్లలకు మొత్తం 53మందికి సుమారు రూ.70వేలు ఖర్చు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎం గోలి పద్మ పాల్గొన్నారు.

స్వశక్తితో ఎదగాలి


మాట్లాడుతున్న గండూరి కృపాకర్

భానుపురి (సూర్యాపేట): మహిళలు స్వశక్తితో ఎదిగి తమ కుటుంబాలకు ఆసరాగా నిలవాలని 45 వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని 45వార్డులో సూర్యాపేట లయన్స్ క్లబ్, లయన్స్ క్లబ్ ఆఫ్ స్ఫూర్తి ఆధ్వర్యంలో మహిళలకు ఉచితంగా ఏర్పాటు చేసిన మగ్గం వర్క్ శిక్షణను ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో సూర్యాపేట లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కొండపల్లి లక్ష్మారెడ్డి, ఎండి ఫిరోజ్, ఇరిగి కోటేశ్వరి, బీరవోలు హైమావతి, ముప్పారపు విద్యాసాగర్, భిక్షం, సందీప్, అనిల్, మగ్గం వర్క్ శిక్షకులు రుచితా, రేణుక పాల్గొన్నారు.

విద్యుత్ అధికారుల తనిఖీలు


వివరాలు వెల్లడిస్తున్న ఏఈ శ్రీకాంత్

అర్వపల్లి: విద్యుత్ చౌర్యాన్ని అరికట్టడంలో భాగంగా సోమవారం అర్వపల్లిలో విద్యుత్ అధికారులు 15 బృందాలుగా ఏర్పడి ఇళ్లు, దుకాణాలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా 509 సర్వీసులను తనిఖీ చేసి విద్యుత్ చౌర్యంతో పాటు పలు అవకతవకలకు పాల్పడుతున్న 57 మందిపై కేసులు నమోదు చేసినట్లు స్థానిక ఏఈ వాస శ్రీకాంత్ తెలిపారు. కార్యక్రమంలో ఏడీఈలు నక్కా రవికుమార్, రెడ్డిమళ్ల తేజస్వి, డి.రమాదేవి, సబ్ ఇంజనీర్ గిరిబాబు, ఫోర్‌మన్ మల్లయ్య, లైన్ ఇన్‌స్పెక్టర్లు జోయల్, వెంకటేశ్వర్లు, డివిజన్ పరిధిలోని 10మంది ఏఈలు పాల్గొన్నారు.

మహిళలకు రక్షణ కరువు


సభ్యత్వ నమోదులో పాల్గొన్న మహిళలు

ఆత్మకూర్(ఎస్) : దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోతుందని ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా నాయకురాలు గుణగంటి నీలమ్మ ఆందోళనవ్యక్తం చేశారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన పీఓడబ్ల్యూ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఎక్కడ చూసినా అఘాయిత్యాలు, హత్యలు యాసిడ్ దాడులు జరుగుతున్నాయన్నారు. వాటిని నివారించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు. కార్యక్రమంలో పీఓడబ్ల్యూ నాయకులు బట్టిపెల్లి లక్ష్మమ్మ, సావిత్ర, మంజుల, ఆదమ్మ,రేణుక, ఉప్పమ్మ, ఇజ్జమ్మ, లింగమ్మ, కమలమ్మ పాల్గొన్నారు.

'కార్పొరేట్'కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు


యూనిఫాం పంపిణీ చేస్తున్న హెచ్ఎం

అర్వపల్లి: కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు మారాయని కోమటిపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సైదులు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్‌పర్సన్ షేక్ షమీనా అన్నారు. కోమటిపల్లి పాఠశాలలో సోమవారం విద్యార్థులకు యూనిఫాంలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు రామసాని సృజన, అంగన్‌వాడీ టీచర్ టి.శివరంజని పాల్గొన్నారు.

బీరువా బహూకరణ

పెన్‌పహాడ్: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు సోమవారం 2005-06 సంవత్సరం పదవ తరగతి విద్యార్థులు బీరువా బహూకరించారు. ఈ సందర్భంగా వారికి ఉపాధ్యాయులు ప్రత్యేక అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఎంఈఓ నకిరేకంటి రవి, ఉపాధ్యాయులు కృష్ణ ప్రసాద్, విద్యార్థులు వెంకన్న, సైదులు,.జావిద్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.